క్లుప్తంగా

బడుగు వర్గాలకు మేలు చేసే బడ్జెట్


చెల్లెం ఆనందప్రకాష్

పాలకొల్లు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో ఐదవ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ బడుగు, బల హీన, దళిత, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు మేలు చేసే బడ్జెట్ అని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ అభివర్ణించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని రంగాలను అభివృద్ధి చేసే దిశగా బడ్జెట్ ప్రవే శపెట్టారని పేర్కొన్నారు. సంక్షేమానికి ఎక్కువ నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

పాలకొల్లు సెంట్రల్: గృహ లబ్ధిదారులు వేగవం తంగా ఇళ్లు నిర్మాణం చేసుకోవాలని హౌసింగ్ ఏఈ డి సత్యనారాయణ తెలిపారు. గురువారం స్థానిక 7వ సచివాలయంలో 16, 17 వార్డులకు సంబంధించిన గృహలబ్ధిదారులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏఈ సత్యనా రాయణ మాట్లాడుతూ లబ్ధిదారులు ఇళ్లు సొం తంగా నిర్మించుకోలేనే పక్షంలో కాంట్రాక్టర్ ద్వారా ఇళ్లు నిర్మించేలా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి కాంట్రాక్టర్‌కు లబ్ధిదారులు కేటగిరి 3 అంగీకారపత్రం రాసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ ప్రవీణ్, సెక్రటరీలు శివన్నారాయణ, మహిళా పోలీస్ సౌమ్య పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పాలకొల్లు అర్బన్: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు మండల పరిషత్ కార్యాలయం లోని జీఎంసీ బాలయోగి సమావేశ మందిరం లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంగాని వెంక టేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి అధికారులు, నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

చినమల్లంలో లేగదూడల ప్రదర్శన

పెనుగొండ: పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో గురువారం చినమల్లంలో లేగదూడల ప్రదర్శన, దూడల పోషణపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. చినమల్లంకు చెందిన రైతులు 44 లేగ దూడలను ప్రదర్శనకు తీసుకు వచ్చారు. దూడల పోషణపై ఏపీ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజే సీ్స ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు డాక్టర్ జేసు రత్నం మాట్లాడుతూ లేగదూడల పెంపకంపై అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో పశు సంవ ర్థక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.ప్రమీ లారాణి, సిద్ధాంతం పశువైద్యులు టి.రామిరెడ్డి, సర్పంచ్ చిట్టూరు సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ బొక్కా ఏడుకొండలు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

యలమంచిలి: వరి సాగులో రైతులంతా సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి కాశీమాత చెప్పారు. కాజ గ్రామంలో గురువారం ఆమె నర సాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఈద అనిలకుమారితో కలిసి పర్యటించారు. గ్రామంలోని వరిచేలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. అలాగే వంతుల వారీ విధానంపై అవగాహన కల్పించారు.

పేద విద్యార్థికి వసుధ ఆర్థిక సహాయం

పాలకొల్లు అర్బన్:పేద విద్యార్థులకు విద్యాప రంగా ఆర్థిక సహాయం అందించడానికి వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు చేస్తున్న కృషి అభినందనీయమని కాపు సం క్షేమ సంఘం అధ్యక్షుడు డా.ముచ్చర్ల సంజయ్ అన్నారు. పాలకొల్లు పట్టణానికి చెందిన భావన దివ్యజ్యోతి నూజివీడు ట్రిపుల్ ఐటీ మూడో సంవత్సరం చదువుతోంది. వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజు రూ.10వేలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సహాయాన్ని డా. సంజయ్ చేతుల మీదుగా అందజేశారు. ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీల విజయంతో వైఎస్సార్ సీపీ శ్రేణుల సంబరాలు


పాలకొల్లు గాంధీబొమ్మల సెంటర్‌లో హర్షం వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పాలకొల్లు అర్బన్: దళిత, బహుజనులకు రాజకీ యంగా గుర్తింపు కల్పించిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఆ వర్గ ప్రజలు జీవితాంతం రుణ పడి ఉంటారని పెనుమదం సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు కొర్రపాటి వీరాస్వామి అన్నారు. ఎమ్మెల్సీలుగా కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్ విజయం సాధించడంపై గురు వారం పాలకొల్లు గాంధీబొమ్మల సెంటర్‌లో బాణసంచా కాల్చారు. పాలకొల్లు నియోజకవ ర్గంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ నాయకులంతా కలిసి పనిచేస్తామన్నారు. జయహో వైఎస్సార్... శ్రీనివాస్ నాయకత్వం వర్ధిల్లాలి, సీఎం జగన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఎం పీటీసీ సభ్యుడు చుట్టుగుళ్ల ఆంజనేయులు, పార్టీ నాయకులు సబ్బితి సాగర్, అన్నదానం సమాజం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ మామిడి వెంకటేశ్వర రావు (బాబు), పాటంశెట్టి నాగరాజు, గెద్దాడ ఏసుబాబు, అడబాల మూలాస్వామి, ఆకుమర్తి సుగుణరావు, కండిబోయిన సత్యనారాయణ, కెల్లా దుర్గారావు, పైలా రాజశ్రీ, వాకాడ అప్పా రావు, పసుపులేటి వీరాస్వామి, సాలా శ్రీను, దిడ్ల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో...

యలమంచిలి: వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియో జకవర్గ ఇన్‌చార్జి, జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, పార్టీ నాయకుడు వంకా రవీంద్రనాథ్‌లు ఎమ్మె ల్సీలుగా భారీ మెజారిటీతో గెలుపొందిన నేప థ్యంలో గురువారం యలమంచిలి మండల నాయకులు సంబరాలు చేశారు. ఈ సందర్భంగా యలమంచిలిలో ఎంపీపీ రావూరి వెంకటరమణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు దివంగత మహా నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రావూరి వెంకటరమణ మాట్లాడుతూ పార్టీ పట్ల, ప్రజల పట్ల అంకితభావం, చిత్తశుద్ధితో పని చేయడం వలనే శ్రీనివాస్, రవీంద్రనాథ్‌లు అంచ లంచెలుగా ఎదిగి ఎమ్మెల్సీ స్థాయికి చేరుకున్నార న్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు గొల్లపల్లి శ్రీనివాసరావు, కొప్పాడి శ్రీనుబాబు సర్పంచ్ మద్దా శ్రీనివాసరావు ఎంపీటీసీ సభ్యులు డేగల సూర్యప్రభ సొసైటీ చైర్మన్‌లు చివటపు నాగేశ్వర రావు, గుర్రాల వెంకట్రావు నాయకులు రావూరి వెంకటకోటి మురళీకృష్ణ, దొంగ విజయ్‌కుమార్, వెలిచేటి నరసింహవర్మ, డేగల వెంకటేశ్వరరావు, గుబ్బల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బడుగులపై పవన్‌ది నిజమైన ప్రేమ కాదు


తిర్రే బాబూరావు

నరసాపురం: రాష్ట్రంలో వెనుక బడిన వర్గాలు, దళితులపై జనసేన అధినేత పవన్ కళ్యాన్ కపట ప్రేమ చూపిస్తు న్నారని మున్సిపల్ రిటైర్డ్ అధికారి, షెడ్యూల్ కులాల సంక్షేమసంఘం నరసాపురం శాఖ అధ్యక్షుడు తిర్రే బాబూరావు విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుల రాజకీ యాలు తనకు పడవు అంటూనే పదేపదే బహిరంగ వేదికల్లో కుల ప్రస్తావనలు తెస్తున్న పవన్ ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఎలాంటి సందేశం ఇస్తున్నారో? గమనించాలని అన్నారు. చంద్రబాబును ఉద్ధరించడానికే పవన్ పని చేస్తు నట్టుగా ప్రజలకు ఇదివరకే అర్థమైపోయిందన్నారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, దళితుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి తీసుకున్న చర్యలు గతంలో ఏ ముఖ్యమం త్రి, నాయకుడు తీసుకోలేదన్నారు. పవన్‌కు, చం ద్రబాబుకు మూకుమ్మడిగా బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి


పాలకొల్లులో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సభ్యులు


మొగల్తూరులో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు


మార్టేరు ప్రాంతీయ వరిపరిశోధనా స్థానంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న శాస్త్రవేత్తలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బంగారు వారి శ్రీ వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లో తహసీల్దార్ కార్యాలయం, గాంధీబొ మ్మల సెంటర్, మన్యం జగ్గమ్మ సత్రం ప్రాం తాల్లో ఉన్న పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పులిహోర ప్యాకెట్లు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్య క్షులు మామిడి వెంకటేశ్వరరావు (బాబు), సెక్రటరీ రేపాక ప్రవీణ్ భాను, నాళం బాపిరా జు, నాళం శ్రీనివాస్, సలాది జనార్ధనరావు, మామిడి శివయ్య, పిరాట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ..

పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా స్థానిక కంచర్ల పురుషోత్తం వాసవి క్లబ్ కళ్యాణ మండపంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు అవసరమైన డైపర్స్‌ను ఆమె బం ధువుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యిమ్మిడి రాజేష్, సెక్రటరీ పలి వెల శివ, ట్రెజరర్ చవ్వా సతీష్, ఎస్ కామేశ్వ రరావు, పి సత్యనారాయణమూర్తి, అప్పన మాదవ్, పిరాట్ల శ్రీను, కారుమూరి సూర్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ డాక్టర్ కావలి మౌని, హెచ్ఎ రాయ పూడి భవానీప్రసాద్, కారుమూరి సబిత పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన పొట్టిశ్రీరాములు జీవితం ఆద ర్శనీయమని బీజీబీఎస్ మహిళా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ అన్నారు. గురువారం కళాశాలలో పొట్టిశ్రీరా ములు జయంతిని నిర్వహించారు. పొట్టి శ్రీరా ములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అలాగే పట్టణంలోని గ్రేడ్–1 శాఖా గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. శాసత్రవేత్త ఆర్‌వీ సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవ తరణ కోసం చేసిన త్యాగాలు గుర్తు చేశారు. లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి, సభ్యులు కె.వెంకటేష్, జీవన్‌కుమార్ పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంత్యుత్సవం పెనుగొండ పంచాయతీ అవరణలో నిర్వహించారు. గురువారం శ్రీరా ములు విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని కొనియాడారు. సర్పంచ్ నక్క శ్యామలాసోనీ, కార్యదర్శి నర సింహమూర్తి, జూనియర్ అసిస్టెంట్ మహం తి పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని గురువారం ఘనంగా నిర్వహిం చారు. మొగల్తూరు సర్పంచ్ పడవల మేరీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులర్పించగా ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులు నివా ళులర్పించారు. పడవల సత్యనారాయణ, పువ్వాడ శేషగిరి, కొత్త ముత్యం, రాజా, వార్డు సభ్యులు పెంకే చంటి, యల్లమిల్లి గణ పతి, రామనాధం బుజ్జి, మద్దూరి పెద్దిరాజు, రాయుడు లక్ష్మణరావు పాల్గొన్నారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: ఆంధ్ర రాష్ట్ర సాదన కోసం ప్రాణాలర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంని గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని తూర్పుతాళ్లు –1 సచివాలయం, జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాల ఆవరణలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పిం చారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ కార్యదర్శి కోట్ల వెంకట సత్యనారాయణ, చార్టర్ అధ్యక్షులు కోట్ల సుధాకర్, క్లబ్ సభ్యులు పువ్వాడ మారియ్య, పల్లపోతు రాము, శిరం వీరబ్రహ్మం, పెద్దిరాజు, శిరం శ్రీను పాల్గొన్నారు.

మార్టేరులో..

పెనుమంట్ర: మార్టేరు ప్రాంతీయ వరి పరిశో ధనా స్థానం, వ్యవసాయ పాలిటెక్నిక్‌లలో అమర జీవి పొట్టి శ్రీరాములు 123వ జయం తి ఉత్సవాలు నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఏడీ ఆర్ డాక్టర్ ఎం చారుమతి, ప్రధా న శాస్త్రవేత్త డాక్టర్ కెఎం దక్షిణామూర్తి, శాస్త్రవేత్త బి అనూష ముఖ్య అతిథులుగా హాజరై పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమా లలువేసి నివాళులర్పించారు. అనంతరం వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు అమర జీవి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర, ఆంధ్ర రాష్ట్ర అవతరణకోసం ప్రాణ త్యాగం వంటి అంశాలపై ప్రసంగించారు.

పోడూరులో..

పోడూరు: విద్యార్థులు ప్రాథమికస్థాయి నుం చే పోటీతత్వం అలవర్చుకోవాలని శ్రీకనక దుర్గ, శ్రీవాసవి స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మన్ బేతాళం సూర్యనారాయణ పిలుపునిచ్చారు. పోడూరు శివారు కొత్తపేట ప్రాథమిక పాఠ శాలలో శ్రీ కనకదుర్గ, శ్రీవాసవి స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో గురువారం పొట్టిశ్రీ రాములు జయంతి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముందుగా పొట్టిశ్రీరాములు చిత్రప టానికి సేవాసంస్థ చైర్మన్ సూర్యనారాయణ, పాఠశాల హెచ్‌ఎం కేతా నాగరాజు, పీఎంసీ చైర్మన్ చిట్టూరి నరసింహారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని 34 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేశారు. హెచ్‌ఎం నాగరాజు, పీఎంసీ వైస్‌చైర్మన్ కత్తులజుజు సుధ పాల్గొన్నారు.

పంచాయతీకి కంప్యూటర్ బహూకరణ

మొగల్తూరు: గ్రామానికి చెందిన షార్ మాజీ డైరెక్టర్ పద్మశ్రీ ఎంవైఎస్ ప్రసాద్ సోదరులు తమ తండ్రి ఎంఆర్ సూర్యనారాయణ జ్ఞాపకార్థం గురువారం పం చాయతీ కార్యాలయానికి కంప్యూటర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ సోదరులు మాట్లాడుతూ గతంలో తాను పంచాయతీ కార్యాలయం సం దర్శించిన సమయంలో పంచాయతీ కార్యాలయానికి కంప్యూటర్ అవసరంగా సిబ్బంది కోరారని దీంతో తమ తండ్రి జ్ఞాపకార్థం కంప్యూటర్ అందించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడవల మేరీ, మలపాక పేరి శాస్త్రి, వాసుదేవ మూర్తి, గ్రామ కార్యదర్శి జయరాజు, గంటా సుబ్బారావు పాల్గొన్నారు.

గజల్ శ్రీనివాస్ తల్లికి పరామర్శ


గౌతంరెడ్డికి స్వాగతం పలుకుతున్న ఆసుపత్రి సిబ్బంది

పాలకొల్లు సెంట్రల్: ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ పి గౌతమ్ రెడ్డి గురువారం గజల్ శ్రీనివాస్ తల్లిని పరామర్శించడానికి పట్టణానికి విచ్చేశారు. గజల్ శ్రీనివాస్ తల్లి రత్నావళి అనారోగ్యం రీత్యా స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుప త్రిలో చికిత్స పొందుతున్నారు. గౌతంరెడ్డి ఆమెను పరామర్శించి ఆమె ఆరోగ్యం పట్ల వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌతంరెడ్డికి ఆసుపత్రి నిర్వాహకులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు లక్కంరాజు సునీత, ఆసుపత్రి చైర్మన్ తటవర్తి కృష్ణమూర్తి, డైరెక్టర్లు తెలనాకుల సురేష్, అడ్డాల వాసుదేవరావు, శారద, మేడికొండ శ్రీనివాసు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు


పూలపల్లిలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు - శశికళ దంపతులు

పాలకొల్లు అర్బన్: మండలంలోని పూలప ల్లిలో సుమారు రూ.70లక్షలతో నిర్మించిన శ్రీ గంటాలమ్మ, శ్రీదేవుళమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ పూజలు గురువారం వైభవం గా ప్రారంభమయ్యాయి. ఆలయ ఆవ రణలో నిర్మించిన ప్రత్యేక యాగశాలలో సోం పల్లికి చెందిన బ్రహ్మశ్రీ మానేపల్లి సత్యనా రాయనశర్మ గారి బ్రహ్మత్వంలో మాజీ ఎమ్మె ల్సీ మేకా శేషుబాబు - శశికళ, దాసరి విజయ్‌కుమార్ (నాని) - విజయలక్ష్మి, ఉని కెల శ్రీనివాసరావు - రామంజలి దంప తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు మేకా కోటేశ్వరరావు, గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, గంటా నరసింహమూర్తి, కోళ్ల వెంకట్, గుబ్బల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేవతామూర్తుల విగ్రహాలకు క్షీరాభిషేకం

మండలంలోని వాలమర్రులో పెన్మెత్స సత్యసీతారామరాజు (మునసబు) జ్ఞాప కార్థం భక్తుల విరాళాలు సుమారు రూ.2కోట్లతో నిర్మించిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ, విగ్రహ, శిఖర ప్రతిష్ఠలో భాగంగా గురు వారం దేవతామూర్తుల విగ్రహాలకు క్షీరా భిషేకం నిర్వహించారు. అర్చకస్వామి బ్రహ్మశ్రీ ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదా చార్యులు బ్రహ్మత్వంలో గ్రామానికి చెం దిన 12 మంది దంపతులు ఆలయ ఆవర ణలో నిర్మించిన యాగశాలలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. సుమారు 300 లీటర్ల ఆవుపాలతో విగ్రహాలకు క్షీరా భిషేకం చేశారు.

నేడు డయల్ యువర్ డీఎం

నరసాపురం: ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరి ష్కారం కోసం శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటలు వరకూ డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నరసాపురం ఆర్టీసీ డీఎం ఎస్ సుబ్బన్నరెడ్డి చెప్పారు. నరసా పురం డిపో పరిధిలోని నరసాపురం, పాలకొల్లు, మొగల్తూరు, యలమంచిలి, పెనుగొండ ప్రాంతాల 99592 25486కు ఫోన్ చేసి సమస్యలు వివరిం చాలని కోరారు.

బస్సు పాసుల పంపిణీ


పెనుగొండ: నరసాపురం ఆర్టీసీ అధికారులు వికలాం గులకు మంజూరు చేసిన బస్సు పాస్‌లను పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ పంపిణీ చేశారు. గురువారం పంచాయతీ వద్ద నర్సాపురం ఆర్టీసీ ఆధ్వ ర్యంలో బస్సు పాస్‌ల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిం చారు. శిబిరంలో 35 మందికి బస్సు పాస్‌లు, 40 మంది వికలాంగులకు రైల్వే పాస్‌లను మంజూరు చేశారు. నరసాపురం డిపో అసిస్టెంట్ మేనేజరు ధన లక్ష్మీ, ప్రోగ్రాం ఆఫీసరు కె.వెంకటాద్రి పాల్గొన్నారు.

శ్రీదానమ్మతల్లి ఆలయ అభివృద్ధికి విరాళం


రాజమండ్రిలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న భరత్‌రెడ్డి తల్లిదండ్రులు.


పెనుమంట్ర: అమరావతిలోని ఇండస్ట్రీస్ ఇన్‌ఫ్రాస్ట్ర క్చర్ ఇన్‌వెస్ట్‌మెంట్ డిపార్టుమెంట్‌లో ప్రభుత్వ సల హాదారునిగా పనిచేస్తున్న ఎస్ ఇల్లిందలపర్రు గ్రామానికి చెందిన వెలగల భరత్‌రెడ్డి గ్రామ దేవత శ్రీదానమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు విరాళం అందజేశారు. ఈమేరకు గురువారం రాజమండ్రిలోని ఆయన తల్లిదండ్రులు వెలగల శివాజీరెడ్డి దంపతుల చేతులు మీదుగా కమిటీ సభ్యులకు అందజేసినట్లు అభివృద్ధి కమిటీ సభ్యుడు, పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారా యణరెడ్డి(వాసు) తెలిపారు.

మెరిట్ విద్యార్థికి నగదు పురస్కారం


మానవతా సంస్థ తరఫున మెరిట్ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

పెనుమంట్ర: మానవతా సంస్థ పెనుమంట్ర శాఖ ద్వారా మెరిట్ విద్యార్థికి ప్రతిభా పురస్కారం అం దజేశారు. మార్టేరు శివరావుపేటక చెందిన దేసెట్టి మోహనకిశోర్ మార్టేరు వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్‌లో 594 మార్కులు సాధించి, శ్రీకాకుళం ఐఐటీలో మంచి ర్యాంకుతో ఉచిత విద్యను అభ్యసిస్తున్న సందర్భంగా మానవత సంస్థ తరఫున రూ. 10వేల నగదును గురువారం అందజేశారు. కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షులు చిర్ల శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ బాణాల శ్రీనివాసరావు, జిల్లా ప్రతినిధి కొత్త సత్య నారాయణమూర్తి, గౌరవ అధ్యక్షులు పడాల జగన్నాథరెడ్డి పాల్గొన్నారు.

ఈ క్రాప్ జాబితాను సరిచూసుకోవాలి


పోడూరులో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు

పోడూరు: రైతుభరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీ నిమిత్తం అందుబాటులో ఉంచిన ఈ క్రాప్ జాబితాను రైతులంతా సరిచూసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు పిలుపుని చ్చారు. పోడూరులో గురువారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17 వరకు ఈ క్రాప్ జాబితా రైతుభరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తారని, ఈ క్రాప్ వివరాల్లో అభ్యంతరాలు ఉంటే రైతులు రైతుభరోసా కేంద్రాల్లో లిఖితపూర్వ కంగా దరఖాస్తు చేయాలని తెలిపారు. రైతుల అభ్యంతరాలను సరిచేసి ఈనెల 20న తుది జాబి తాను రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఏడీఏ ఎ.పార్వతి, తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు, మండల వ్యవ సాయాధికారి జి.సత్యనారాయణ, వీఏఏలు జ్ఞానే శ్వరి, సుమతి, వీఆర్‌ఓలు కుమార్, వర్మ, పంచా యతీ కార్యదర్శి పుచ్చకాయల రవి పాల్గొన్నారు.

పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మొగల్తూరు: నాడు–నేడులో చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ ఆర్‌సీ ఆనంద్ కుమార్ ఆదేశించారు. గురువారంస్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మరుగుదొడ్లు, అదనపు తరగతి గదులు నిర్మాణాలు పూర్తి చేసి ఈనెలాఖరులోగా బిల్లులు ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈసమావేశంలో పంచాయతీరాజ్ ఏఈ అశోక్, ఈవోఆర్డీ నవీన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.